# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది 05.09.2018 (బుధవారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXIX /70/2018 తేది: 31.08.2018

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 30-34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20-27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 30-34 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

**వరి**

- దోమపోటు ఉధృతి తగ్గించుటకు ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలిబాటను వదులుకొని తూర్పు పడమర దిశలలో వరసలను ఉండే విధంగా వరినాట్లు వేసుకోవాలి.
- వర్షాలు అధికంగా కురిసిన ప్రాంతాలలో బాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశించకుండా మరియు తెగులు వ్యాప్తిచెందకుండా నివారించుటకు నత్రజని ఎరువులను తాత్కాలికంగా (5-7 రోజులు) వాయిదావేయాలి.
- నల్గొండ, ఖమ్మం మరియు నిజామాబాద్ జిల్లాలో లద్దె పురుగు (Cut Worm) ఆశించడమైనది. నివారణకు, 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో తాటాకు తెగులు, కాండంతొలుచు మరియు ఆకు ముడత పురుగు ఆశించుటకు అనుకూలం. పురుగు మరియు తెగులు గమనించినట్లయితే, నివారణకు

  **తాటాకు తెగులు**

  – 2 మి.లీ. క్వినాల్ ఫాస్ లేదా ప్రోఫినోఫాస్ లేదా 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **కాండంతొలుచు పురుగు**

  – 8 కిలోల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4G గుళికలను ఎకరా పొలంలో వేసుకోవాలి.

  **ఆకు ముడత**

  – 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- 25-30 మరియు 50-55 రోజుల మొక్కజొన్న పైరుకు పైపాటుగా ఎకరానికి 30-35 కి. యూరియా మరియు 10 కి. మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎరువులను వేసుకోవలెను.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,
  - విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 12 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.
  - ఎమమేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా థైమేమిథాక్సాన్ 9.5% + లాంబ్డసైహాలోత్రిన్ 12.6% - 0.5మి.లీ. లేదా క్లోరాన్‌ట్రినిలిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- నేలలో ఎక్కువ మోతాదులో తేమ ఉన్నచో మొక్కజొన్నలో ఎండు తెగులు సోకుటకు అనుకూలం. తెగులు వ్యాప్తి నివారణకు పొలంలోని మురుగు నీటిని తీసివేయాలి.

**ప్రత్తి**

- 35-40 రోజుల ప్రత్తి పైరుకు పైపాటుగా ఎకరానికి 25-30 కి. యూరియా, మరియు 10 కి. మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎరువులను వేసుకోవలెను.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, మోనోక్రోటోఫాస్ మందును మరియు నీటిని 1:4 నిష్పత్తిలో కలిపి లేత కాండంపై మెత్తని బ్రష్ తో విత్తిన 45 మరియు 60 రోజుల పైరుకు పూయవలెను.
- నేలలో ఎక్కువ మోతాదులో తేమ ఉన్నచో ప్రత్తిలో ఎండు తెగులు సోకుటకు అనుకూలం. తెగులు వ్యాప్తి నివారణకు 3 గ్రా. కాపర్‌ఆక్సీక్లోరైడ్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**సోయాచిక్కుడు**

- సోయాచిక్కుడులో కాండం తొలుచే ఈగ మరియు పెంకు పురుగు గమనించడమైనది. నివారణకు, 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 2 మి.లీ. క్వినాల్‌ఫాస్ + 5 మి.లీ. వేప గింజల కషాయం (NSKE) లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- సోయాచిక్కుడులో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు, 2.5 మి.లీ. క్లోర్‌పైరిఫాస్ లేదా 1 మి.లీ. నోవల్‌యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**ఆముదం**

- జోగులాంబ_గద్వాల్, వనపర్తి మరియు మహబూబ్‌నగర్ జిల్లాలో జూన్ రెండవ పక్షంలో విత్తిన ఆముదం పంటపై దాసరి పురుగు ఆశించడం గమనించడమైనది. పురుగు ఉధృతిని గమనిస్తూ సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలి.
  - పొలంలో ఎకరాకు 8-10 పక్షి స్థావరాలను అమర్చాలి.
  - దాసరి పురుగు మొదటి దశలో పరాన్న జీవులకు హాని చేయని వేపనూనె 5 మి.లీ. లీటరు నీటిలో కలిపి ఆకుల అడుగు భాగం బాగా తడిచేలా పిచికారి చేయాలి.

- పొలంలో దాసరి పురుగును ఆశించే మైక్రోప్లైటిస్ పరాన్న జీవి ఉనికిని గమనించాలి.  పరాన్న జీవి ఆశించినచో ఏ విధమైన పురుగు మందులు పిచికారి చేయరాదు.
- పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు **1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 1.5 గ్రా, థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

**కూరగాయలు**

- ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితులలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే సూచనలున్నాయి.  నివారణకు ఫిప్రోనిల్ @ 2మి.లీ. లేదా థయోమిథాక్సిమ్ @ 0.3 గ్రా మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- **రాష్ట్రంలో వర్షపాత సూచనలు ఉన్నందున మిరప నారును ప్రధాన పొలంలో నాటుకోవాలి.**

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**
**Agro Climate Research Centre(ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE**
**PERIOD ENDING 05.09.2018 (Till Wednesday morning)**

**BulletinNo.XXIX/70/2018** **Dt:31.08.2018**

During last three days light rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 30-34$^0$C and 20-27$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light rains may occur at isolated places over different parts of the State. The maximum and minimum temperatures are likely to range between 30-34$^0$C and 21-27$^0$C, respectively.

## WEATHER BASED AGRO-ADVISORIES

### Rice

- Take up transplanting of rice in East West direction with 20 cm alley ways at 2 m interval to minimize the incidence of BPH during crop season.
- In areas where heavy rainfall is received to avoid the incidence and further spread of Bacterial Leaf Blight (BLB) temporarily postpone (5-7 days) the application of Nitrogen fertilizers.
- The incidence of Cut Worm is noticed in Nalgonda, Khammam and Nizamabad districts. To control, spray Chlorantriniliprole @ 0.3 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Hispa, Stem borer and Leaf Folder in rice. If incidence is noticed, to control

  **Hispa**
  - Spray Quinalphos or Profenophos @ 2 ml or Chlorpyriphos @ 2.5 ml per liter of water.

  **Stem Borer**
  - Apply Cartap Hydrochloride 4g @ 8kg per acre.

  **Leaf Folder**
  - Spray Chlorantriniliprole @ 0.3 ml per liter of water.

### Maize

- Top dress Urea @ 30-35 kg and 10 kg Muriate of Potash per acre for Maize for 25-30 days and 50-55 days old crop.
- Incidence of Armyworm (*Spodoptera Frugiperda)* is noticed in Maize crop. To control,
  - Poison baiting with Thiodicarb (mix 10kg rice bran + 2 kg jiggery + 2-3 liters of water; keep the mixture for 24 hours to ferment and add 100 g Thiodicarb just half an hour before the application in the field). The bait application should be done into the whorl of the plant.
  - Spray Emamectin benzoate @ 0.4 g/liter (@80g/acre) or Chlorantriniliprole @ 0.3 ml (@60ml/acre) per liter of water into the whorl of the plant.
- The excess soil moisture is congenial for the incidence of Late Wilt disease in maize. To prevent the disease drain out the excess water from the maize fields.

**Cotton**

- Top dress Urea @ 25-30 kg and Muriate of Potash @ 10 kg per acre for 35-40 days and 55-60 days old Cotton crop.
- Prevailing weather conditions are congenial for the incidence of sucking pests in cotton. To prevent the pests, apply Monocrotophos and water in 1:4 ratio with a soft brush on tender part of the stem for 45 and 60 days old crop.
- The excess soil moisture is congenial for the incidence of Wilt in Cotton. To prevent the spread of the disease soil drench with Copper-Oxy-Chloride @ 3 g per liter of water.

**Soybean**

- The incidence of Stem Fly and Stem Girdler is noticed in Soybean. To control, spray Dimethoate @ 2 ml per liter or Quinalphos @ 2 ml + Neem seed kernel extract (NSKE) @ 5 ml per liter or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.
- The incidence of Spodoptera is noticed. To control, spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 1 ml per liter of water.

**Castor**

- The incidence of Castor Semilooper is noticed in crop sown during 2nd fortnight of June in Jogulamba_Gadwal, Wanaparthy and Mahabubnagar Districts. Monitor the spread of the pest and adopt the following IPM measures
  - Arrange bird perches @ 8-10 per acre
  - To control early instar larvae spray Neem oil @ 5 ml or BT @ 1 g per litre of water.
  - Observe for natural Parasitization of *Microplitus* in the field. If noticed, do not spray the chemical
  - Under severe incidence of pests spray Acephate @ 1.5 g or Thiodicarb @ 1.5g per litre of water.

**Vegetables**

- The prevailing dry weather conditions are congenial for incidence of sucking pests in vegetables. To control, spray Fipronil @ 2ml or Thiomethoxim @ 0.3g per litre of water.
- In view of the rainfall forecast take up transplanting of Chillies.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC)**
**PJTSAU,Rajendranagar,Hyd-30.**